







• ఖిల్లా రామాలయంలో కళాకారులు చేతితో రంగురంగుల కలర్లతో వేసిన శ్రీరాముని ప్రతిమ

హోరెత్తిన జైశ్రీరాం

- అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంతో జిల్లాలోని అన్ని రామాలయాల్లో ప్రత్యేక పూజలు
- ప్రతీఇంటా దీపావళి పండుగలా వేడుకలు
- ఖిల్లా రామాలయంలో పూజల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ
- ఆర్మూర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకు రామాలయాలతో పాటు ఇతర ఆలయాల్లో ప్రజలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఊరేగింపులతో పాటు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాలు, కమ్యూనిటీ హాల్‌లలో టీవీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలోని బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను వీక్షించారు. జైశ్రీరాం నినాదాలతో ఆలయాలు మార్మోగాయి. నిజామాబాద్, ఆర్మూర్‌లో ఎమ్మెల్యేలు పాల్గొనగా మిగతా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివర్గాల వారు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

• జిల్లాలో కిక్కిరిసిన ఆలయాలు

జిల్లా అంతటా భక్తులతో ఆలయాలు కిక్కిరిసాయి. వివిధ సంఘాలు, సంస్థలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని దేవాలయాల్లో పెద్దఎత్తున ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలోని రామాలయాలతోపాటు ఇతర ఆలయాలను ముస్తాబుచేశారు. భక్తులు పెద్దఎత్తున ఈ ఆలయాలకు వచ్చి దర్శించుకోవడంతోపాటు వీటిలో ఏర్పాటుచేసిన స్క్రీన్‌ల ద్వారా అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపనను వీక్షించారు. జిల్లాలోని అన్ని గ్రామాల పరిధిలో ఉత్సవాల మాదిరిగా కార్యక్రమాలను నిర్వహించారు. రామాలయాలతోపాటు హనుమాన్ ఆలయాలు, ఇతర ఆలయాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దఎత్తున ఊరేగింపులు గ్రామ, మండల స్థాయిలో చేపట్టారు. డీజేలు, ఇతర ఏర్పాట్లనుచేసి జైశ్రీరాం అంటూ ర్యాలీలను నిర్వహించారు. పెద్దఎత్తున ఈ ఉత్సవాల్లో జిల్లా ప్రజలు పాల్గొన్నారు. పలుదేవాలయాలు, కమ్యూనిటీ ఆలయాల పరిధిలో అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా అన్నదానాలను నిర్వహించారు. ప్రభుత్వకార్యాలయాలు యదావిధిగా కొనసాగిన చాలాచోట్ల ఉద్యోగులు, ఇతర వర్గాల వారు పాల్గొన్నారు. నిజామాబాద్‌లోని ఖిల్లా రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆర్మూర్‌లోని సిద్దుల గుట్టతోపాటు అంకాపూర్‌లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించారు. డిచ్‌పల్లిలోని అమృతాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీజిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ పాల్గొన్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఖిల్లా రామాలయం, సుభాష్‌నగర్ రామాలయం, పెద్దరామమందిరం, జెండా బాలాజీ ఆలయం, గోల్‌హనుమాన్, శంభుని గుడి, పాత కలెక్టరేట్ వద్ద వినాయకుడి ఆలయం, మారుతినగర్‌లోని కృష్ణుని గుడి, ఉత్తర తిరుమల ఆలయంతోపాటు నగరం పరిధిలోని పలు దేవాలయాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్‌తో పాటు ఇతర సంఘాల నేతలు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.


గోల్ హనుమాన్ వద్ద ముగ్గులు వేస్తున్న మహిళలు

500 ఏళ్ల కల సాకారమైంది..

• ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపనతో 500 ఏళ్ల నాటి హిందువుల కల సాకారమైంది. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అయోధ్య ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుతుంది. శ్రీరాముని జీవితం సమస్త మానవాళికి ఆదర్శమని ఆయన అన్నారు. ఆ మహాపుణ్యకార్యాన్ని చూడటం ప్రజల పూర్వజన్మ సుకృతం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొని ధన్యులు కావాలి.


నగరంలోని గోల్ హనుమాన్ మందిరం వద్ద వేడుకలు


బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపనను స్క్రీన్‌లో వీక్షిస్తున్న భక్తులు


ఖిల్లా రామాలయానికి తరలివచ్చిన భక్తులు


నగరంలోని శంభుని గుడిలో దీపారాధనలో పాల్గొన్న మహిళలు

ఎమ్మెల్సీగా మహేష్ కుమార్‌గౌడ్ ఏకగ్రీవం

• నియామక పత్రం అందజేసిన అసెంబ్లీ కార్యదర్శి



ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ సోమవారం ముగియడంతో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత మహేష్ కుమార్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.. • నిజామాబాద్ అర్బన్

కోలాహలంగా ఉర్సు ఉత్సవాలు

• గంధల్ సమర్పణలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గీయుల స్వల్ప వాగ్వాదం


గంధల్‌ను నెత్తిన ఎత్తుకున్న ఎమ్మెల్యే పోచారం


ఒంటె, గుర్రం తోడుతో గంధల్ ఊరేగింపు

వర్ని, జనవరి 22: మండలం బడాపహాడ్ ఉర్సు ఉత్సవాలు సోమవారం కోలాహలంగా ప్రారంభమయ్యాయి. సంప్రదాయ ప్రకారం జలాల్‌పూర్‌లోని షేక్ ఖదర్ ఇంటి వద్ద మొల్లలు, ముజావర్లు, తహసీల్దార్ అతిథుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అక్కడ భోజన విరామం అనంతరం గ్రామ చావిడి వద్ద ఉత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, తహసీల్దార్ నారాయణ, జడ్పీటీసీ హరిదాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భక్తుల మధ్య సన్మాన కార్యక్రమం, కవ్వాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాలలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దూరం, దూరంగా కూర్చుని కవ్వాలిని తిలకించారు. అనంతరం గంధం, చాదర్ పూలను ఒంటె, గుర్రం తోడుతో సమర్పణ కోసం నిర్వాహకులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి నెత్తిన ఎత్తడంతో ఆయన గంధల్‌ను సమర్పించేందుకు ముందుకు సాగారు. దీంతో ఏనుగు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమను ఉత్సవాలకు పిలిచి గంధల్‌ను సమర్పించే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. దీంతో స్వల్పవివాదం ఏర్పడడంతో ముందుకు సాగిన గంధల్‌ను వెనక్కి రప్పించి ఏనుగు రవీందర్ రెడ్డికి సైతం పోలీసులు, నిర్వాహకులు ప్రాధాన్యం కల్పించారు. దీంతో శాంతియుతంగా గంధల్, చాదర్ పూలు, నూతన వస్త్రాలు వాయిద్యాలు, ముజావర్లు, మొల్లల పూజలు కొనసాగాయి. ఫకీరుల విన్యాసాల మధ్య ఒంటె, గుర్రం తోడుతో వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులు, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం జోహర్ నమాజ్ అనంతరం బడాపహాడ్‌లో కొలువు దీరిన హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేని బాబాకు పూజల మధ్య గంధల్, చాదర్‌పూలు, నూతన వస్త్రాలను సమర్పించారు. ఉత్సవాలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సీఐ జయేష్, ఎస్ఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



తగ్గిన పసుపు సాగు

- అధిక వర్షాలతో తగ్గిన దిగుబడి
- తవ్వకాలను మొదలు పెట్టిన రైతులు
- మార్కెట్‌లోకి కొద్దిరోజులుగా కొత్త పసుపు
- సాగు తగ్గడంతో పెరిగిన డిమాండ్
- ఎన్నికల హామీ ప్రకారం ధర ఉండాలంటున్న రైతులు

నిజామాబాద్,జనవరి22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో పసుపు సాగువిస్తీర్ణం తగ్గిపోయింది. గడిచిన కొన్నేళ్లుగా ధర లేకపోవడంతో రైతులు సాగును తగ్గించారు. ఈ యేడు ధర పెరిగిన వేసిన పంటకు తగినంత దిగుబడి రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్నిరకాల వైరస్‌లు, వర్షాలు బాగా పడటంతో పసుపు కాండం పెరగకపోవడంతో ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు. పండిన పసుపునకు ప్రస్తుతంఉన్న ధరే ఉండేలా చూడాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. యేటా పెట్టుబడి పెరగడంతో తగిన ధర రాకపోవడంతో విస్తీర్ణం తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు.

• గిట్టుబాటు లేక తగ్గిన సాగు..

ఆర్మూర్ డివిజన్‌లో మూడు తరాలుగా పసుపు సాగు చేస్తున్నారు. నష్టాలు వచ్చినా మరో ఏడాది ధర బాగుంటుందేమోనని నమ్మకంతో ఈ పసుపును వేస్తున్నారు. జిల్లాలో పదేళ్ల క్రితం వరకు 50వేల ఎకరాల నుంచి 60 వేల ఎకరాల వరకు పసుపు సాగయ్యేది. గత కొన్నేళ్లుగా ధర తగ్గడం పెట్టుబడి పెరగడం వల్ల గిట్టుబాటు కాకపోవడంతో ప్రతీయేడు సాగు విస్తీర్ణం తగ్గిస్తూ వస్తున్నారు. గతంలో 10 ఎకరాల వరకు పసుపును సాగుచేసిన రైతులు ప్రస్తుతం ఒకటిరెండు ఎకరాలలోనే వేస్తున్నారు. మూడేళ్లుగా రేటుతగ్గడం వల్ల విస్తీర్ణాన్ని కొంతమంది రైతులు తగ్గించగా, మరికొంత మంది రైతులు ఈ పసుపు పంట వేయలేదు. ఏళ్ల తరబడి సాగుచేసిన పసుపు వల్ల నష్టాలు పెరుగుతుండటంతో ఈ యేడాది 19వేల ఎకరాల్లోనే పంటను వేశారు. జగిత్యాల, నిర్మల్ జిల్లాల పరిధిలో కూడా కొంతమేర సాగు తగ్గించారు.

• పెరుగుతున్న పెట్టుబడి

పసుపు సాగుకు ప్రతీ ఏడాది పెట్టుబడి పెరుగుతోంది. ధర వస్తుందనే నమ్మంతో రైతులు సాగు చేస్తున్నా గిట్టుబాటు ధర రావడంలేదు. పంట వేసినప్పటి నుంచి తవ్వి ఉడకబెట్టే వరకు రైతు రూ.80వేల నుంచి లక్షా 20వేల వరకు ఖర్చు చేస్తున్నాడు. పంట వేసే సమయంలో మట్టి, పశువుల ఎరువు వేస్తున్నారు. దీనికి ఎకరాకు 20వేలవరకు ఖర్చు చేస్తున్నారు. విత్తనం, ఎరువులు, మందులు, ఇతర పనుల కోసం భారీగా ఖర్చు చేస్తున్నారు. పసుపు తవ్వేందుకు ఎకరాకు 10నుంచి 15వేల వరకు ఖర్చు చేస్తుండగా ఉడకబెట్టేందుకు 5వేల వరకు ఖర్చు అవుతోంది. మొత్తంగా లక్ష వరకు ఖర్చు అవుతున్నా దిగుబడి మాత్రం కొన్నేళ్లుగా తగ్గుతోంది. ఎకరాకు 20 నుంచి 25 క్వింటాల మధ్య రావడంతో రైతులకు పెట్టుబడి మించి రావడంలేదు. గత కొన్నేళ్లుగా మెజార్టీ రైతులు క్వింటాకు 5వేల నుంచి ఆరున్నర వేల మధ్యే అమ్మకాలు చేస్తున్నారు. కొద్దిమంది రైతులు క్వింటా రూ.8వేల వరకు అమ్మినా ఇతర రైతులకు రావడంలేదు. కాడి, గోళా రకాలకు ధరలు కూడా ఎక్కువగా రాకపోవడం వల్ల రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. పెట్టుబడి పెరగడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, ఇతర రాష్ట్రాలు ఇస్తున్నట్లు బోనస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పసుపు విస్తీర్ణాన్ని రైతులు తగ్గించారు. పెట్టుబడులు పెరగడం, తవ్వే సమయంలో కూలీల కొరత ఎక్కువగా ఉండటం వల్ల కూడా రైతులు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు.

• పసుపునకు పెరిగిన డిమాండ్

పసుపునకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ పెరిగింది. ఆరునెలలుగా ధర పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం పసుపు క్వింటా రూ.8500 నుంచి 11500 మధ్య అమ్మకాలు జరుగుతున్నాయి. కొద్దిమంది రైతులకు క్వింటాకు 12వేల వరకు కూడా ధర వస్తోంది. గడిచిన వారం రోజులుగా మార్కెట్‌కు కొద్దిగా కొత్తపసుపు వస్తోంది. రైతులు తమ దగ్గర నిలువ ఉంచిన గతేడాది పసుపుతోపాటు కొత్త పసుపును మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం కూడా దిగుబడి అంతగానే ఉంది. భారీ వర్షాలు, ఇతర వ్యాధులతో కాండం పెరగలేదు. గత సంవత్సరం జూన్‌లో పంట వేసిన రైతులు గడిచిన 20 రోజులుగా తవ్వకాలను చేపట్టి పసుపును మార్కెట్‌కు తెస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన విధంగా పసుపు రైతుకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్నారు. ఈ యేడాది జిల్లాతోపాటు ఇతర జిల్లాలో పసుపు సాగు తక్కువగా ఉండటంతో డిమాండ్ కూడా ఎక్కువ వస్తుందని రైతులు అంచనా వేస్తున్నారు.

• ధర పెరిగేనా?

ఎన్నికల సమయంలో పసుపు రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ధర పెరుగుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని ఆశిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పసుపు బోర్డు ప్రకటించడంతో పాటు పరిశోధన కేంద్రాన్నిఏర్పాటు చేస్తామని ప్రధాని ఎన్నికల సమయంలో ప్రకటించడంతో రైతులు ఆశలతో ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందే పసుపు బోర్డుకు సంబంధించిన సన్నాహాలు మొదలవుతాయని భావిస్తున్నారు. పసుపు బోర్డుతోపాటు పసుపు పరిశోధన కేంద్రాన్నిఏర్పాటు చేస్తే పంటకు డిమాండ్ వస్తుందని రైతులు అంచనాకు వస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు రైతులను ఈ యేడాది పట్టించుకుంటే విస్తీర్ణం కూడా పెరుగుతుందని విజ్ఞప్తి చేస్తున్నారు.

దిగుబడి రావడం లేదు..



• చిన్న రాజన్న, రైతు, నూత్‌పల్లి

ఎన్నో కష్టాలు పడి పసుపు సాగు చేశాం. భారీగా డబ్బులు పెట్టుబడి పెట్టాం. దిగుబడి మాత్రం తగినంత రావడంలేదు. పంట భారీ వర్షాలు, వైరస్‌లతో కాండం ఎదగకపోవడం వల్ల దిగుబడి తగ్గుతోంది. పెట్టుబడి మాత్రం భారీగా పెరిగింది.

ప్రభుత్వం పట్టించుకోవాలి



• మహేష్, రైతు, డొంకేశ్వర్

ఈ యేడాది పసుపు సాగు తగ్గింది. దిగుబడి అంతంతగానే ఉంది. ప్రభుత్వం పసుపు రైతులను పట్టించుకోవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ధర వచ్చేలా చూడాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్నందున మేలు జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి.

మంచి ధర వచ్చేలా చూస్తున్నాం..



• వెంకటేశం, మార్కెట్ కార్యదర్శి

మార్కెట్‌లో ప్రస్తుతం పసుపుకు ధర బాగా వస్తోంది. పాత పసుపుతో పాటు కొత్త పసుపు కూడా మార్కెట్‌కు వస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త పసుపు వస్తుండటంతో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. మార్కెట్‌లో కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నాం. మంచి ధర వచ్చే విధంగా చూస్తున్నాం.

మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్‌అలీలకు జిల్లా నేతల సన్మానం



మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీలను సన్మానిస్తున్న ఆకుల లలిత దంపతులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సలహాదారుడిగా నియమితులైన మాజీ మంత్రి షబ్బీర్ అలీలను జిల్లాకు చెందిన పలువురు నేతలు సోమవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత దంపతులు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, నాయకులు గడీల రాములు, రత్నాకర్, తదితరులు షబ్బీర్‌అలీని సన్మానించారు. ఈ సందర్భంగా శాలువ, బుకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

8 రోజుల్లో ముగియనున్న పదవీ కాలం

● ప్రగతి పనులకు పైసలేవీ..? ● లక్షల్లో సర్పంచుల బిల్లుల పెండింగ్ ● ఆందోళనలో ప్రజాప్రతినిధులు



ఎత్తొండ గ్రామ పంచాయతీ



కోటగిరి గ్రామంలో చేపట్టిన సీసీ డ్రైనేజీ

కోటగిరి,జనవరి22: సర్పంచుల పదవి కాలం ఈ నెలాఖరుకు ముగుస్తుండడంతో పెండింగ్ బిల్లులపై గ్రామ ప్రథమ పౌరులో ఆందోళన నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత సర్పంచుల పదవి కాలంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు విరివిరిగా రావడంతో సర్పంచులు గ్రామాలలో హరితహారం, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, సీసీ డ్రైనేజీలు, రహదారుల నిర్మాణం, వీధి లైట్ల ఏర్పాట్లు తదితర పనులకు లక్షలు వెచ్చించారు. పెట్టుబడి పెట్టి పనులు చేసిన బిల్లుల మంజూరులో గత ప్రభుత్వంతో పాటు ఉపాధి హామీలో చేసిన వాటికి నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారు. పలుమార్లు గత ప్రభుత్వ పెద్దలను కలిసిన ప్రయోజనం లేకపోవడంతో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉమ్మడి జిల్లాలో పలువురు సర్పంచ్‌లు వివిధ రూపాలలో తమ నిరసనలు తెలిపారు. పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించలేక సర్పంచ్‌లు భిక్షాటన చేసి తమ నిరసనను నిస్సాహాయతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రయత్నించారు. తమ పదవి కాలం ముగుస్తున్న పెండింగ్‌లో ఉన్న లక్షల రూపాయల బిల్లులు రాకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు ఇంటి చుట్టు తిరుగుతున్న కోటగిరి మండలంలోని ఎత్తొండ సర్పంచ్ సాయిబాబా పలు సందర్భాలలో వాపోయారు. సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడగించడం పట్ల ఇప్పటికి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఎన్నికల నిర్వహణ పట్ల సైతం ప్రభుత్వం మొగ్గు చూపకపోవడంతో వచ్చే నెల నుండి ప్రత్యేక అధికారుల పాలన ఉండవచ్చు అనే ప్రచారం జరుగుతుంది. తాము పదవిలో ఉన్నప్పుడే బిల్లులను క్లియర్ చేసుకోవాలనే తాపత్రాయంతో సర్పంచ్‌లు ప్రభుత్వ పెద్దల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

● గుదిబండలా మారిన ట్రాక్టర్ల నిర్వహణ

గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను కొనుగోలు చేయాలని గత ప్రభుత్వం ఆదేశించింది. సర్పంచ్‌లు అప్పులు చేసి మరి ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. నెల నెల పంచాయతీల నుండి వసూలు చేసిన సొమ్మును గ్రామాలలో నియమించిన మల్టీపర్పస్ వర్కర్లు, సిబ్బంది జీతాలకే సరిపోవడంతో ట్రాక్టర్ల నిర్వహణ పంచాయతీ సర్పంచ్‌లకు గుది బండలా మారింది. చాలా చోట్ల నిర్వహణ లేకపోవడంతో అవి మూలకు చేరాయి. డీజిల్ బిల్లులతో పాటు హరితహారంలో చెట్లకు నీరు పెట్టడం వల్ల వచ్చే డబ్బులు సకాలంలో రాకపోవడంతో ట్రాక్టర్ల డ్రైవర్లకు నెల నెల జీతాలు ఇచ్చే పరస్థితి లేకపోయింది. వెయ్యికి పైగా జనాబా ఉన్న గ్రామాలలో పరిస్థితి కొంత అనుకూలంగా ఉన్న చిన్న పంచాయతీలు, కొత్తగా ఏర్పడిన పంచాయతీలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. చిన్న పంచాయతీలకు నెల నెల లక్ష లోపే ఆదాయం ఉండగా ఖర్చు మాత్రం 3లక్షలకు పైగా ఉండడంతో సర్పంచ్‌లకు ఏమి చేయాలో తోచక అప్పులు చేసి మరి నిర్వహణ చేపట్టారు. ఇప్పుడు ఈ బిల్లులు రాకపోవడం త్వరలోనే పదవి కాలం ముగియనుండడంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1050కి పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు సగానికి పైగా గ్రామ పంచాయతీలకు 3నుంచి 4లక్షలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత ప్రజాప్రతినిధుల ద్వారా తెలిసింది. ఎక్కువగా ఉపాధి హామీ కింద చేపట్టిన పనులకు, సిబ్బంది జీతాలు గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం. ఉపాధి హామీ కింద గ్రామాలలో వైకుంఠ ధామాలు, రైతు వేదికలతో పాటు అనేక పనులు చేశారు. ఈ పనులకు సంబంధించి గత ఏడాది మే నెలాఖరు వరకు బిల్లులు మంజూరయ్యాయి. జూన్ నుండి ఆరు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. కొన్ని చోట్ల ప్రభుత్వం నుండి డబ్బులు రాగా ఉపాధి హామీ కింద నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. మరి కొన్ని చోట్ల ఉపాధి హామీ కింద మంజూరైన రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదు. ఉమ్మడి జిల్లాలో కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చిన నిధులతో పాటు ఉపాధి హామీ కింద పంచాయతీలకు సుమారు వంద కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలి



కోటగిరి మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి 10నెలలు కావస్తుంది. సుమారు 10లక్షల పెట్టుబడి పెట్టగా ఇప్పటి వరకు బిల్లులు రాలేదు. ఎంబీ రికార్డులు నమోదు చేసి పంపామని అధికారులు చెబుతున్న నిధులు మంజూరు కావడం లేదు. ఏడాది నుండి ఇబ్బందులు పడుతున్నాం. పంచాయతీ కార్మికులకు అప్పులు చేసి వేతనాలు చెల్లించాము.

- పత్తి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, కోటగిరి

ఆరు లక్షలకు పైగా నిధులు రావాలి



గ్రామంలో స్పీకర్ పర్యటన సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టాము. మొరం రోడ్లు వేశాము. ఆరు నెలలుగా 9మంది గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేకపోయాము. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆరు లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆరు లక్షలకు తోడు జీతాల చెల్లింపుకు మరో ఆరు లక్షలు బిల్లులు రావాల్సి ఉంది. మరో 8రోజుల్లో పదవి కాలం ముగిసే సమయానికైన ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయాలి.

- ఏజాజ్ ఖాన్, హంగర్గ ఫారం సర్పంచ్

మహంతం, స్టేషన్ ఏరియాల్లో గ్రామసభలు



మహంతం గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ సంగెం శ్రీనివాస్

నవీపేట,జనవరి22: మండలంలోని మహంతం, స్టేషన్ ఏరియాలలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించి ఈ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డ్రోన్ ద్వారా రసాయనిక ఎరువులు పిచికారి చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, స్టేషన్ ఏరియా సర్పంచ్ షకీల్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణ, ఏపీఎం భూమేష్ గౌడ్; ఆర్ఐ మోహన్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రావణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ సామ్రాట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 5నుండి ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభలు సోమవారంతో ముగిశాయి.

ఆలయాల్లో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పూజలు



సిద్దులగుట్టపై రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి దంపతులు

ఆర్మూర్‌రూరల్, జనవరి22: అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠా సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సోమవారం పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. మండలంలో అంకాపూర్ రామాలయం, ఆర్మూర్ సిద్దులగుట్టపై గల రామాలయంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి శ్రీరాముని పాదలు, పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం పెర్కిట్, మామిడిపల్లి, ఇస్సాపల్లి గ్రామాలలో శ్రీరాముని అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అయోధ్య కల 500ఏళ్ళ నాటిదని ప్రతీ హిందువు గర్వించదగ్గ విషమన్నారు. దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని శ్రీరాముడు ప్రతీఒక్కరికి ఆదర్శవంతుడని అన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమం చేపట్టిన ప్రధాని నరేంద్రమోదీ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాలెపు రాజు, ఆలూర్ మండల అధ్యక్షుడు గిరిష్, మాజీ జడ్పీటీసీ లత పీర్‌సింగ్, కౌన్సిలర్ ఆకుల రాము, సొసైటీ మాజీచైర్మన్ గంగారెడ్డి, ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ నిధులతో గోదాం నిర్మాణం



భూమిపూజ అనంతరం మాట్లాడుతున్న దృశ్యం

బోధన్ రూరల్, జనవరి 22 : బోధన్ మండలంలోని పెంటాకలాన్ సహకార సంఘం పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో సోమవారం 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి సహకార సంఘం సొసైటీ ఛైర్మన్ దోనకంటి రాజారెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, అందరి సహకారంతో పెంటాకలాన్ సొసైటీకి వచ్చిన ఆదాయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రూ.17 లక్షలతో గోదాం నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. సహకార సంఘానికి వచ్చిన ఆదాయంతో రైతులందరికీ ఉపయోగపడేలా గోదాంలతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. బర్దిపూర్ గ్రామ రైతులకు ఇక నుంచి తమకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు గ్రామంలోనే అందుబాటులో ఉంటాయన్నారు. రైతుల సంక్షేమం కోసం పెంటాకలాన్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సాయారెడ్డి, శంకర్, పవన్, రమణ, బెజ్జం వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు సువర్ణ, సంజీవ్‌కుమార్, జయశ్రీ భూంరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు బి.శివకుమార్, డైరెక్టర్లు దమ్మయ్య, గోనే లక్ష్మవ్వ, భూంరెడ్డి, ఎస్.పోతిరెడ్డి, కె.చిన్న గంగాధర్, సీఈవో బాబాలతో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు సంజీవ్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, ముత్తి రాములు, సహకార సంఘం సభ్యులు, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెంజర్ల పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

ముప్కాల్, జనవరి22 ముప్కాల్ మండలంలోని రెంజర్ల ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థుల స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన తోటి విద్యార్థులకు విద్య ను బోదించారు. పాఠశాల విద్యార్థులే పాఠశాల హెచ్‌ఎంగా, ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ఈ సందర్భం గా మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: అస్సాంలో భారత్ జోడో న్యాయ యాత్రపై బీజేపీ గుండాల దాడిని ఖండిస్తూ ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు నిఖిల్, శివ తదితరులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయయాత్రపై బీజేపీ దాడిని ఖండిస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నందువల్లే రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం దాడులు చేయిస్తుందన్నారు. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కొంత మంది బీజేపీ చిల్లర నాయకులతో కలిసి దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, విశాల్‌రెడ్డి, చందూ, సాయి తదితరులు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్‌లో తిమ్మాపూర్ విద్యార్థులు ప్రథమం

మోర్తాడ్, జనవరి22: మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో ప్రథమ స్థానం, బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో గెలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెం జర్ల గ్రామంలో గడ్డం జనార్ధన్‌రెడ్డి మెమోరియల్ 68వ ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను ఈ రెండు జట్లు విజేతలుగా నిలిచాయి. దీంతో సోమవారం పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తమ్మిరెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు శ్యామ్, ఉపాధ్యాయులు పురుషోత్తం,చరణ్, శ్యామ్‌రావు, స్వర్ణలత,పాల్గొన్నారు.

అర్గుల్‌లో పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు

జక్రాన్‌పల్లి, జనవరి22: మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం పీడీఎస్ యూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పీడీఎస్ యూ ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు మండల బాధ్యుడు అనిల్‌కుమార్ విద్యార్థులకు పీడీఎస్‌యూ సభ్యత్వాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మమత,శిరీష,అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనారిటీ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి

కోటగిరి,జనవరి22: కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలన్నారు. శాశ్వత బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపాల్ మహ్మద్ మొబిన్ కోరగా సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షహీద్, అఫ్జల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ధర్పల్లి, జనవరి 22:కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బాక, రేకులపల్లి గ్రామాల్లో భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు సంకల్ప యాత్రను చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలకు సంబంధించి క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

యంచ గోదావరిలో వ్యక్తి మృత దేహం లభ్యం

నవీపేట,జనవరి22: మండలంలోని యంచ గోదావరిలో సోమవారం గుర్తు తెలియని 35 నుంచి 40సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. మృతుడు నల్లపు రంగు జీన్ ప్యాంటు, ఖాకీ రంగు గల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. మృతదేహంపై ఎటువంటి గాయాలు లేవని అతడు సుమారు మూడు రోజుల క్రితం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



ఆల్ఫోర్స్ కళాశాలపై ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 39 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, జెడ్పీసీఈవో గోవింద్, డీపీవో జయసుధ, డీఆర్‌డీవో చందర్, ఆర్‌డీవో రాజేంద్రకుమార్‌లు ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలను అప్‌లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

● ఆల్ఫోర్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నగరంలో ఏర్పాటు చేస్తున్న ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవని నిర్మాణం దశలో ఉన్న కమర్షియల్ భవనంలో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, టీవీయూవీ, పీడీఎస్‌యు, జీవీఎస్, టీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ లాల్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజలి, రఘురాం, జైత్రాం రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ



సంతకం చేస్తున్న కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: జాతీయ బాలికల దినోత్సవ వేడుకలనుపురస్కరించుకొని స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఆడపిల్లలను రక్షిద్దాం వారిని చదివిద్దాం అని పిలుపునిచ్చారు. ఈమేరకు అంకితభావంతో కృషి చేస్తామని జిల్లా అధికారులు ప్రతిజ్ఞ చేస్తూ సంతకాలు చేశారు. విద్యార్థులతో పాటు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం, తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీ, డీడదడీఈవో దుర్గాప్రసాద్, డీఐఈవో రఘురాజ్ ఉన్నారు.

ఆర్మూర్‌రూరల్: బాలురతో సమానంగా బాలికలను పెంచాలని, బాలికల పట్ల వివక్ష చూపవద్దని ఏసీడీపీవో జ్యోతి అన్నారు. ఈ కార్య క్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, హెచ్‌ఎం రవీందర్, అంగన్‌వాడి టీచర్‌లు జగదాంబ, సంగీత, గోదావరి, శైలజ, రజిని, పద్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వానికి ఆదర్శ పురుషుడు శ్రీరాముడు : ఎమ్మెల్యే పోచారం

● ఊరూరా అయోధ్య ఉత్సవాలు ● కాషాయ వర్ణ శోభితమైన రోడ్లు ● పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం ● అంబరాన్నంటిన అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు



జాకోరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం



కోటగిరిలో శోభాయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం



గుమ్మిర్యాల్‌లో రాముడి విగ్రహాన్ని తిలకిస్తున్న దృశ్యం



మామిడిపల్లిలో ఉత్సవ మూర్తులతో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

వర్ని,జనవరి22: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా వర్ని ఉమ్మడి మండల వ్యాప్తంగా సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామఆలయాలు, హనుమాన్ మందిరాలు శుద్ధి చేసి అన్నదానం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ నామ జపాలతో ఆలయాలు మార్మోగాయి. జాకోర గ్రామంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు. విశ్వానికి ఆదర్శ పురుషుడు శ్రీరాముడు అని కొనియాడారు. 500ఏళ్లలో ప్రస్తుత కలియుగంలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను కోట్లాది మంది ప్రజలు జరుపుకోవడం మరిచిపోలేని కార్యక్రమంగా పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

బోధన్‌రూరల్: బోధన్ రూరల్, జనవరి 22 : అయోధ్యలో బలరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా సోమవారం బోధన్ పట్టణం, మండలం, సాలూర మండల కేంద్రాల్లోని అన్ని గ్రామాల్లోని దేవాలయాలు రామనామ స్మరణతో మారుమోగాయి. గ్రామాలు, కాలనీల్లో కాషాయ వర్ణ శోభితమైన రోడ్లు ఆకట్టుకున్నాయి. అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో హనుమాన్ మందిరం, శ్రీరామ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్క్రీన్‌పై అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠను భక్తులు వీక్షించారు. పట్టణంలోని ప్రధాన ఆలయాల వద్ద, మండలాల్లోని దేవాలయ ప్రాంగణాల్లో అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠను ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై భక్తులు వీక్షించారు. పట్టణంలోని రామాలయంలో చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. రామనామ స్మరణతో పలు కాలనీలు మారుమోగాయి. అనంతరం పట్టణంలోని పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డితో పాటు పట్టణ ప్రముఖులు తదితరులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్కర్‌నగర్ ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు జెల్లా కమలాకర్, అజయ్, అడ్లూరి శ్రీనివాస్, రామరాజు, శంకర్, రాంచందర్,సుధాకర్‌చారి, బాలరాజులతో పాటు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల గ్రామాల్లో మంగళవారం అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ హిందువు తన ఇంట్లో, ఇంటి బయట దీపాలు వెలిగించారు. సాయంత్రం గ్రామాలలోని పురవీధుల గుండా శ్రీరామ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు.

కోటగిరి: అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కోటగిరి ఉమ్మడి మండలం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో రాముడి ప్రతిమతో భారీ ర్యాలీ నిర్వహించారు. కోటగిరి, పొతంగల్, ఎత్తొండ, ఎక్లాస్‌పూర్, అడ్కాస్‌పల్లితో పాటు ఆయా గ్రామాలలో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పత్తి లక్ష్మణ్, వర్ని శంకర్, సాయిబాబా, పోల విఠల్ సెట్, గణేష్‌సెట్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నవీపేట: అయోధ్యలోని శ్రీ రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో శ్రీరాముడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.అభంగపట్నంలో శ్రీరామ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు.

రెంజల్: అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత నర్సయ్య, పెద్దలు దత్తు రెడ్డి, గంగాధర్ బాబా, సాయరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: మోస్రా మండల కేంద్రంతో పాటు చింతకుంట, తిమ్మాపూర్, దుబ్బతండా గ్రామాలలోని రామాలయం, హనుమాన్ మందిరాలలో అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్‌లో ప్రత్యేక పూజలతో పాటు హోమం, భజనాలు, అన్నదానం నిర్వహించారు. చింతకుంట, మోస్రా గ్రామాలలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచి రామ నామస్మరణ, గేయాలతో ఆలపించారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాల్లో టీవీల ముందు అతుక్కుపోయి తిలకించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వీడీసీ సభ్యులు, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు. మంచిప్ప గ్రామంలో 11 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పూజలు చేశారు.

సిరికొండ: అయోధ్యలో సోమవారం శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన నేపథ్యంలో మండల గ్రామాల్లో భక్తులు జై శ్రీరాం అంటూ రామ జపాన్ని నినాదించారు. గ్రామాల్లో భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్న సత్రాలను ఏర్పాటు చేశారు.సిరికొండలో శ్రీలొంక రామలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు చేయగా, అంగిడి బజారులో రాముని ఉత్సవ విగ్రహానికి ఆలయకమిటీ, వీడీసీలు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఏర్గట్ల: అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రతీ నోట రామ నామం స్మరించుకున్నారు. మండలంలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఏర్గట్ల మండల కేంద్రంలో శ్రీ రామ భక్త మండలి ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేయగా, పద్మశాలీ శివ మార్కండేయ మందిరంలో హోమం నిర్వహించారు.

ముప్కాల్: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన దృష్ట్యా సోమవారం బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ఆయా గ్రామాల ఆలయాలలో రామనామంతో మారుమ్రోగాయి.

భీమ్‌గల్ రూరల్: అయోధ్య రామమందిర బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురష్కరించుకొని సోమవారం భీమ్‌గల్ మండలంలోని అన్ని గ్రామాలయాల్లో శ్రీరాముడి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన రామాలయంలో, ఎస్సీ బీసీకాలనీలో రామాలయంలో భక్తులు పూజలు భారీ ఎత్తున పూజలు నిర్వహించారు. భక్తులతో రెండు రామాలయాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో అంబల్ల సేనపతి, బద్దంవాడ పెద్ద మనుషులు బోగ ఆనంద్, చిన్న గంగారాం, మహిపాల్, గీతమ్మ రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా సోమవారం జక్రాన్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఈ ఉత్సవాలనుభక్తులు,ప్రజలుభక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.

భీమ్‌గల్ రూరల్: వేల్పూర్ మండలకేంద్రంలోని రామాలయంలో సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ రాముడు అందరివాడని,అయోధ్యలో బాలరాముడి నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రతి హిందువుల ఎన్నో శతాబ్దాల కలనేరవేరిందని అన్నారు. ఆబాల రాముడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

డిచ్‌పల్లి: అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఖిల్లా డి చ్‌పల్లి, అమృతాపూర్, ధర్మారం(బి) గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి రామాలయాల్లో పాల్గొని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. టీయూలో అయోధ్య శ్రీరాముల ప్రాణప్రతిష్ఠత సందర్భంగా వర్సిటీ హనుమాన్ ఆలయం వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ సెమినార్ హాల్ లో ప్రత్యేక ప్రసారం ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంతో టీయూ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి, ప్రిన్సిపల్ ఆరతి, సీవోఈ ప్రొ.అరుణ, మహేందర్ రెడ్డి, త్రివేణి, రవీందర్‌రెడ్డి, విద్యార్థులు కషాయ జెండాలతో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

పృథ్వీ అపార్ట్‌మెంట్‌లో రామునికి పూజలు



పృథ్వీ అపార్ట్‌మెంట్ రాములోరి పూజలో పాల్గొన్న కమిటీ సభ్యులు

ఖిల్లా, జనవరి 22: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నగరంలోని పృథ్వీ అపార్ట్‌మెంట్‌లో సోమవారం పూజలు నిర్వహించారు.అపార్ట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు చేశారు. అపార్ట్‌మెంట్ వారితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కాంతారావు, వెంకటనర్సారెడ్డి, కోర్‌పల్లి నర్సారెడ్డిలు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి ఎలక్ట్రానిక్ చేతక్ విడుదల



నూతన వాహనాన్ని ఆవిష్కరిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ అర్బన్, జనవరి 22:ప్రసిద్ధిగాంచిన చేతక్ ఎలక్ట్రానిక్ వాహనాన్ని సోమవారం మార్కెట్‌లోకి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త విడుదల చేశారు. నగరంలోని వినాయక్‌నగర్‌లోని విజయ గణపతి ఆటోమోటీవ్స్ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కెట్‌లోకి విడుదలైన చేతక్ ఎలక్ట్రానిక్ స్కూటర్‌ను తొలి కస్టమర్‌కు అందజేశారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వాహనాల జోరు కొనసాగుతుందని ఎంతో పేరుపొందిన చేతక్ కం పెనీ రూపొందించిన ఎలక్ట్రానిక్ వాహనాన్ని ప్రజలుఆదరించాలన్నారు. ఎన్నో విశిష్ఠతలు ఉన్న ఈ వాహనాన్ని కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఏఎస్‌ఎం ప్రవీణ్, సర్వీస్ ఏఎస్‌ఎం రఘువంశీ, షోరూం నిర్వాహకులు వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



న్యావనందిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, జనవరి 22: ఆదర్శమూర్తి, ఆరాధ్యుడు శ్రీరామచంద్రమూర్తి జన్మస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలంలో శ్రీరామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గుండారం, ఖానాపూర్, కాలూరు, శ్రీనగర్, సారంగాపూర్, తిర్మన్‌పల్లి తదితర గ్రామాల్లో భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు తరలివచ్చారు. స్వామి వారి పూజలో తరించారు. శ్రీనగర్‌లోని కోదండరామాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు

సిరికొండ: మండలం రావుట్ల గ్రామ పరిధిలో గల శ్రీరాజ రాజేశ్వరస్వామి ఆలయంలో నిజామాబాద్ రూరల్ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సోమవారం అన్నపూజ చేసి మొక్కును తీర్చుకున్నారు.అయ్యోధ్యలో శ్రీబాలరాముడి ప్రాణప్రతిష్ఠ రోజున శాసన సభ్యులు భూపతిరెడ్డి మండలంలోని రావుట్ల, న్యావనంది, మైలారం, సిరికొండ గ్రామాల్లోని రామాలాయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.భార్య వినోదినితో కలిసి రాజరాజేశ్వర స్వామి ఆలాయంలో ప్రత్యేకంగా అన్నా పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా కార్యదర్శులు ఎర్రన్న,సంతోస్, తదితరులు పాల్గొన్నారు.

● న్యావనందిలోని సమస్యలన్నీటిని పరిష్కారం చేస్తా

సిరికొండ: సమయం ఇస్తేన్యావనంది గ్రామస్థులు అడిగిన అన్ని సమస్యలను పరిష్కారం చేస్తానని నిజామాబాద్ రూరల్ శాసన సభులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హామీ ఇచ్చారుఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బెజ్జారం రమేష్,కాంగ్రెస్ నాయకులు రవి, ఎర్రన్న, ముత్తెన్న, సంతోష్, నర్సారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: అయోధ్యలో బాలరాముని విగ్రహప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్నిగ్రామాల్లోని ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యేభూపతిరెడ్డిదంపతులు ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మోపాల్, జనవరి 22: మండలంలోని కంజర్ గ్రామ పంచాయతీలో ఉన్న సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సాధారణ గురుకుల పాఠశాల విద్యాలయాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశం కోసం ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపసల్ మాధవిలత సోమవారం తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాం తాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం లక్ష 50వేలు లోపు, పట్టణ విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం 2లక్షలలోపు ఉండాలన్నారు. ఫిబ్రవరి 11న ఉ మ్మడి ప్రవేశపరీక్ష ఉంటుందని విద్యార్థులు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి, అర్హతగల విద్యార్థుల ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.23వతేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

5వ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు నేడు చివరి తేదీ

డిచ్‌పల్లి,జనవరి 22: 5వతరగతి ప్రవేశ పరీక్ష అదే విధంగా తెలంగాణ లోని వివిధ గురుకుల పాఠాశాలు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టీటీడబ్ల్యూఆర్ ఈఐ ఎస్, ఎమ్‌జేపీబీ డబ్ల్యూఆర్‌ఈఐఎస్, టీఆర్‌ఈఐఎస్ పాఠశాలలో 2024 సంవత్సరానికి గాను 5వతర గతికి ప్రవేశం పొందే విద్యార్థులు దర ఖాస్తు చేసుకోవడానికి నేడు చివరి రోజు అని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు.

ఆలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తు

● అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు

ఖిల్లా, జనవరి 22 : అయోధ్యలో బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం అన్ని ఆలయాల వద్ద పోలీసు శాఖ భారీ పోలీసు బందోబస్త్ నిర్వహించారు. పోలీసు కమీషనర్ కల్మేశ్వర్‌శింగేనేవార్ ఆదేశాల మేరకు అదనపు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు (లా అండ్ ఆర్డర్) జయరాం నేతృత్వంలో సీఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సిబ్బందితో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. నగరంలోని ఖిల్లా రఘునాథ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. నగరంలోని గోల్‌హన్మాన్ ఆలయం, సుభాష్‌నగర్ రామాలయం, ఎన్టీ ఆర్ చౌరస్తా వద్ద గల గణేష్ ఆలయంతో పాటు నగరంలోని ఆయా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రామభక్తులు నగరంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సైతం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంది.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

నిజామాబాద్ అర్బన్, జనవరి 22:గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారిగా దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిపేలా ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ, విద్య, వైద్యం, స్త్రీ శిశుసంక్షేమం, ఫిషరీస్, రాష్ట్ర రోడ్డు రవాణా, తదితర శాఖల పని తీరు చాటేలా స్టాల్స్ ఏర్పాటు చే యాలన్నారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారిగా పరిమితితో కూడిన ప్రతిపాధనలు పంపించాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యత ఇస్తూ ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం లోపు వారి పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖతో పాటు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీసంక్షేమ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆస్తులు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, ఇతర ఉపకరణాల పంపిణీ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, అదనపుడీసీపీలు,జడ్పీసీఈవో,డీఆర్‌డీవో,ఆర్‌డీవో కలెక్టరేట్‌ఏవో ఉన్నారు.

అవినీతి బయటపడుతుందనే కేటీఆర్, హరీష్‌రావు విమర్శలు

● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 22: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని వారి అవినీతి బయటపడుతుందనే మాజీమంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నాయకులు తాహెర్‌బిన్ హందాన్, అంతిరెడ్డి రాజరెడ్డి తదితరులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నూతన ప్రభు త్వం ఏర్పడి 50 రోజులు పూర్తికాకుండానే కరెంటు బిల్లులు కట్టవద్దని, పెన్ష న్ ఏమైందని పిచ్చి కూతలు కూస్తున్నారని గత ప్రభుత్వ హ యాం లో జరిగిన అవినీతి బయటపడుతుందని బయపడి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ భృతి, పేపర్ లీకేజీలతో ఎం తో మంది యువతను బలికొన్నారన్నా రు. ఎన్నో హామీలను విస్మరించారని అందు వల్లే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. సోనియాగాంధీ,మల్లికార్జున్ కర్గేల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని వంద రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభు త్వం అమలు చేస్తుందన్నారు. ఈసమావేశంలో ఖైసర్, సర్దార్, నరేంద్రసింగ్ పాల్గొన్నారు.